
# కళాశాలల్లో దీపావళి

సత్యమూర్తి



"మేష్టారూ! రేపు నవంబరు పరీక్షల కేం చదవమంటా ండీ?" అంటూ వచ్చాడో విద్యార్థి. ఈ తను పోయిన జూన్‌లో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలో తప్పాడు. అంచేత ఫేలయిన సబ్జక్టులలో నవంబరుకు వెళ్తున్నాడు.

అప్పటికి పరీక్షలు ప్రారంభ కావడానికి వ్యవధి పదిహేను రోజులు మాత్రమే వుంది. మూడు బ్జక్టులు చదవాలి. అం సబ్జక్టు ఒక్కొంటికి అయిదు రోజు లుంటుం .

అయిదు రోజుల్లో ఒక సబ్జక్ ను చదవగలవడా? కష్ట సాధ్యం. దీన్ని కాస్తా గంటల్లోకి మారిస్తే ఇం కంగారు పడవలసి స్తుంది. సగటు విద్యార్థి సగటున రోజులో అయిదుగంటలు చదు తాడను కుందాం. అయిదు రోజులకు చదివే గంటలు ఇరవై అయిదు సాధార ణంగా ఒక సబ్జక్టులో చదవాల్సిన శ్నలు కూడా కనీసం ఇరవై అయిదుంటాయి. అంటే ఒక గంట ఒక ప్రశ్న వచ్చేలా చదవా లన్నమాట. వస్తుందా? ఇంపాసిబుల్

కాలాన్ని ఇలా విశ్లేషణం సి చెప్పడంతో ఆ విద్యార్థికి నిజంగా భయం వేసింది. ముఖం న బడింది. జీవకళ లోపిం చింది.

ఇంతకాలాతీతమైన సమయ లో కళ్ళుతెరిచి, "మేష్టారూ! ఇంపార్టెంటు" అని కూచుంటే మేష్ట మాత్రం ఏం చేస్తారు? అయినా ఇలాంటి విద్యార్థులు కోకొల్లలు. ఇది "రొటీన్"గా వస్తున్న సంప్ర దాయం!

అయినా టాపిక్ మార్చి ఈ న్ని ఉత్సాహపరచాల ఉద్దే శ్యంతో, "ఏమోయ్! దీపావళి వస్తోం కదా. బాణాసంచా ఏం తయారు చేస్తున్నావ్?" అనడిగాను. ఈ ప టతో నే నాశించిన త్సాహం రాలేదు సరిగదా మరింత నిరుత్సాహ కి పోయాడు.

"ఏం దీపావళి సార్! సరిగ్గా ఈ పరీక్షలు అప్పుడే వ్చనాయ్. ప్రతి ఏడూ మందుగుండు సామాను గోటీపడి కాల్చే వాళ్ళం. ఈ సారి వాటి జోలికిపోతే నా పని బాణాస చా అయిపోతుందని న్నగారి వార్నింగు. ఇంట్లోనేవుండి పుస్తక ు ముందేసుక్కూచో మంటు న్నారు. నిజం చెప్పాలంటే, నా ఉ రకేమీ ఎక్కడం దండీ." అంటూ దిగాలుగా చెప్పాడు.

పాపం! అతన్ని చూసి నాకే జాలేసింది. పండగొస్తోందన్న ఉత్సాహం అతనిలో ఏకోశానా కనిపి చలేదు. అఖిలభారతా నిలోనూ అమితానందంగా జరుపుకోవాల్సిన పండుగ ఇలా దిగజారిపోవడం నాక్కూడా చాలా బాధ కలిగించింది. అందులోనూ ఉత్సాహం ఉర కలువేసే విద్యార్థులే ఉదాసీనంగా ఉంటే, పండుగ ప్రాభవం ఇంకెక్కడ కనిపిస్తుంది?

* * *

పదేళ్ళ క్రితం నేను కాలేజిలో చదువుకునే రోజులు గుర్తొచ్చి నాయి. అప్పు డెంత బాగుండేది! దీపావళి పండుగెంత సంబరంగా జరుపుకునే వాళ్ళం!

అయితే, అతిగా వెళ్లడం కూడా అనర్ధదాయకమే. ఆ రోజుల్లో ఆ కాలేజి అల్లరికి కాస్త ప్రసిద్ధి. దీపావళి పండగొస్తే మా వాళ్ళకి (విద్యార్థులకి) పట్టపగ్గాలుండేవి కావు. ఇళ్ళల్లో రెండు రోజులతో ముగింపయ్యే పండుగ మా కాలేజిలో కనీసం రెండు వారాలుండి మరీ వెళ్ళేది. అప్పటిదాకా మామూలుగా వుండే విద్యార్థులు ఆ రెండు వారాలు ఒకొకడు టపాకాయగానూ, పిసింద్రీగానూ, తారాజువ్వలాగా మారిపోతారు. చిచ్చు బుడ్లల్లా విరుచుకుపడేవారు. ఆటంబాంబులా పేలేవారు. భూచక్రంలా గిరగిరా తిరిగేవారు. దీపావళి సందడి కేంపస్ అంతా కొట్టవచ్చినట్లు కనబడేది.

నరకాసురుడి పేరుచెప్పి, ఆ రెండు వారాలు, మా లెక్చరర్లు, పాపం నరకం అనుభవించేవారు. సీరియస్‌గా పాఠం చెబుతూండగా ఓ మూలనుంచి ఢాం అని బాంబు పేలేది. మేష్టారు అదిరి పడేవారు. గోడ టపాకాయల మూలంగా క్లాస్ రూం గోడలనిండా నల్ల మచ్చ లుండేవి. తారాజువ్వలూ! చిచ్చుబుడ్లు సరే సరి. ఇలా ఎవడిష్టం వచ్చి నట్లు వాడు వీరవిహారం చేసేవారు. ఆ పదిరోజులూ కాఫీ డబ్బులు కూడా పొదుపుచేసి, బాంబులు కొనడంలో మదుపుచేసేవారు. ఏంతైనా ఆ 'ఎంజాయ్‌మెంట్' ఇంట్లో రాదు కదా!

మేము ఆ కాలేజీలో చేరకముందు, ఓ సంవత్సరం కాలేజీలో 'విపరీతమైన బాంబింగ్' జరుగుతున్న కారణంగా ప్రిన్సిపాల్‌గారు కాలేజీని వారం రోజులపాటు మూసివేశారట! ఆశ్చర్యంగా లేదూ? అయినా నిజం!

* * *

ఇప్పుడు నాకో ఆలోచన వచ్చింది. కాలేజిలోనే దీపావళి పండుగ ఎందుకు జరుపుకోరాదు? అని. ఇలా చేస్తే విషాదంగానూ,

ముఖావంగానూ వుండే విద్యార్థుల వదనాలు ఆ రోజునైనా వెలుగుతాయని. ఆ వెలుగుని శాశ్వతం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తారని. ఇందువల్ల దీపావళి పండుగ ప్రాభవం కూడా పెరుగుతుంది.

ప్రతి కళాశాలలోనూ సంవత్సరం పొడవునా చాలా వేడుకలు జరుపుకుంటారు. ఉదాహరణకు, విద్యార్థిసంఘం ప్రారంభోత్సవం (ఇనాగ్యురల్ డే), స్వాతంత్ర్యదినోత్సవం, బాలల దినోత్సవం, నూతన సంవత్సరం, వార్షిక సాంస్కృతికోత్సవాలు మొదలైనవి. ఈ జాబితాలో దీపావళిని కూడా కలుపుకోవాలని నా ఉద్దేశ్యం.

ఇళ్లను అలంకరించినట్లు కాలేజిలను కూడా దీపాలతో అలంకరించాలి. ఆ రోజు రాత్రి విద్యార్థినీ, విద్యార్థులు వారి కాలేజిలో సమావేశ మవుతారు. వారు తెచ్చుకున్న బాణాసంచా సరదాగా కాల్చుకుంటారు. తిను బండారాలు కూడా తెచ్చుకుని, ఒకరి కొకరు మార్చుకుంటే, ఆ ఆనందాన్ని వర్ణించడానికి మాటలు చాలవు.

ఆ తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటుచేసుకుని వినోదాన్ని పొందుతారు. ఇవన్నీ పూర్తయ్యేటప్పటికి దాదాపు సగం రాత్రవుతుంది. అపుడు ఎవరిళ్ళకు వారెళ్ళిపోతారు. లేకపోతే కాలేజీ గ్రౌండులోనే గుంపులు గుంపులుగా కూర్చుని కబుర్లాడుకుంటూ తెల్లవార్లూ కాలక్షేపంగా కాలక్షేపం చేసెయ్యొచ్చును.

ఈ కార్యకలాపాలన్నిటిలోనూ అధ్యాపకులు కూడా పాల్గొనాలి. లేకపోతే పైన చెప్పినవన్నీ శృతిమించి రాగాన పడగల ప్రమాదం లేకపోలేదు. అయితే క్లాసులో లాగా సీరియస్‌గా ఉండకుండా ఆరోజు స్నేహితుల్లాగా వాళ్ళతో సరదాగా గడపాలి. దీనివల్ల విద్యార్థులకు అధ్యాపకులమీద గౌరవం పెరుగుతుందేగాని, లోకువైపోతామని ఎవరైనా అనుకుంటే పొరబాటని నా అభిప్రాయం. సాధ్యమైనంతవరకు బయటవాళ్ళను చేరనివ్వకుండా వుంచటం మంచిది.

దేశం ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిలో, ఈ విధంగా 'వేస్ట్' చెయ్యడం మంచిది కాదని కొందరనవచ్చు. కొంతవరకు ఇది సబబుగానే వుంది. అలాగని చెప్పి, ఇళ్లల్లో పెట్టేఖర్చు మానుతున్నారా? లేదు. కళాశాలల్లో సామూహికంగా చేస్తే, విడివిడిగా పెట్టేఖర్చు కన్నా తక్కువే వుంటుంది.

నేను చదివిన కాలేజీల్లాంటి వాటిల్లో జరిగే అతివృష్టి, 'డల్'గా వుండే కాలేజీల్లోని అనావృష్టి సమస్యలు, దీనివల్ల చాలావరకు పరిష్కారమైపోతాయి.

ఈ పద్ధతిని అమలు జరిపిననాడు, నా దగ్గరకు విచారంగా వచ్చిన విద్యార్థి ముఖం ఆ రోజున వెలిగిపోతూ కనిపిస్తుంది. మన క్కావలసిందదేగా! దీపావళి పండుగ ఉద్దేశ్యం కూడా అదే!

మరి ఇళ్ళన్నీ దీపాలతో వెలుగుతూంటే కాలేజీలు, మన విద్యాలయాలు చీకటిలో మగ్గిపోవాలా? ఈ చీకటిని పారద్రోలవలసిన బాధ్యత మనమీద లేదా!

★★★